శ్రీ దత్త ఘోర కష్టోద్ధారణ స్తోత్రమ్

- భావార్థముతో -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ దత్త ఘోర కష్టోద్ధారణ స్తోత్రం - భావార్థముతో -

01. శ్రీపాద శ్రీవల్లభ త్వం సదైవ
శ్రీదత్తాస్మాన్పాహి దేవాధిదేవ।
భావగ్రాహ్య క్లేశహారిన్సుకీర్తే
ఘోరాత్ కష్టాత్ ఉద్ధరాస్మాన్ నమస్తే॥

దేవాధిదేవా! శ్రీ దత్తాత్రేయా! భక్త పరాధీనుడవని పేరుగాంచిన నీవు, మమ్ములను రక్షించమని, ఘోరమైన కష్టములనుండి, బాధాకరమైన వ్యాధులనుండి, కష్టముల నుండి తప్పించవలసినదిగా ప్రార్థిస్తూ శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

02. త్వం నో మాతా త్వం పితాఽప్తోఽధిపస్త్వం
త్రాతా యోగక్షేమకృత్సద్గురుస్త్వమ్।
త్వం సర్వస్వం నో ప్రభో విశ్వమూర్తే
ఘోరాత్ కష్టాత్ ఉద్ధరాస్మాన్ నమస్తే॥

ప్రభో దత్తాత్రేయా, బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపుడవైన నీకన్నా మాకు అధికులెవ్వరూ లేరు. నీవే మా తల్లివి, తండ్రివి, యజమానివి, బంధువు, సద్గురుడవు. నీవు అనుక్షణం మా యోగక్షేమములను విచారించు చుందువు. మాకు సర్వస్వమైన నిన్ను ఘోరమైన కష్టములనుండి, బాధాకరమైన వ్యాధులనుండి, కష్టముల నుండి తప్పించవలసినదిగా ప్రార్థిస్తూ శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

03. పాపం తాపం వ్యాధిమాధిం చ దైన్యం
భీతిం క్లేశం త్వం హరాశు త్వదన్యమ్।
త్రాతారం నో వీక్ష్య ఈశాస్తజూర్తే
ఘోరాత్ కష్టాత్ ఉద్ధరాస్మాన్ నమస్తే॥

హే ఈశ్వరా, మా సమస్త పాప తాపములనుండి, శారీరక, మానసిక వ్యాధులనుండి, దారిద్ర్యము, భయము, బాధలనుండి, మమ్ములను రక్షించుటకు నీకన్నా మరెవరూ లేరు. మాకు సర్వస్వమైన నిన్ను ఘోరమైన కష్టములనుండి, బాధాకరమైన వ్యాధులనుండి, కష్టముల నుండి తప్పించవలసినదిగా ప్రార్థిస్తూ శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

\- - - === - - -

04. నాన్యస్త్రాతా నాఽపి దాతా న భర్తా
త్వత్తో దేవ త్వం శరణ్యోఽకహర్తా।
కుర్వాత్రేయానుగ్రహం పూర్ణరాతే
ఘోరాత్ కష్టాత్ ఉద్ధరాస్మాన్ నమస్తే॥

నీకన్నా మమ్ములను రక్షించువారు, మాకు వరములను ప్రసాదించువారు, మమ్ములను భరించువారు మరింకెవరున్నారు. నిన్ను శరణుజొచ్చిన వారి సమస్త బాధలను నీవు తొలగించెదవు. ఓ అత్రి మహర్షి పుత్రుడా, మాకు సర్వస్వమైన నిన్ను ఘోరమైన కష్టములనుండి, బాధాకరమైన వ్యాధులనుండి, కష్టముల నుండి తప్పించ వలసినదిగా ప్రార్థిస్తూ శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

\- - - === - - -

05. ధర్మే ప్రీతిం సన్మతిం దేవభక్తిం
సత్సంఙ్గాప్తిం దేహి భుక్తిం చ ముక్తిమ్।
భావాశక్తిం చాఖిలానందమూర్తే
ఘోరాత్ కష్టాత్ ఉద్ధరాస్మాన్ నమస్తే॥

ఓ అఖిలాండేశ్వరా! మాలో ధర్మము యెడల ప్రేమ, భక్తి, బుద్ధి, సత్సంగము, ముక్తిలను ప్రసాదించుము. మా కోరికలను నెరవేర్చి, మాకు సర్వస్వమైన నిన్ను ఘోరమైన కష్టములనుండి, బాధాకరమైన వ్యాధులనుండి, కష్టముల నుండి తప్పించ వలసినదిగా ప్రార్థిస్తూ శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

– – – === – – –

06. శ్లోకపంచకమేతద్యో లోకమంగళవర్ధనమ్।
ప్రపఠేన్నియతో భక్త్యా స శ్రీదత్తప్రియో భవేత్॥

ఎవరైతే ఈ శ్లోకాలను నిత్యం భక్తితో స్మరిస్తారో, వారు శ్రీ దత్తాత్రేయునకు ఇష్టులై, ఆయనచే సమస్త సన్మంగళములను, సంఘములో గౌరవమును ప్రసాదింపబడి ధన్యులవుతారు.

– – – === – – –

– – ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమద్వాసుదేవానంద సరస్వతీ స్వామీ విరచితం " **శ్రీ దత్త ఘోర కష్టోద్ధారణ స్తోత్రమ్** " సంపూర్ణమ్ – –

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)